ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 09.08.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. హర్ ఘర్ తీరంగా కార్యక్రమంలో పాల్గొని , వికసిత్ భారత్ సాధనకు తమ సంకల్పాన్ని ప్రకటించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పౌరులకు పిలుపునిచ్చారు.
2. జాతీయ పరీక్షల సంస్థ NTA పనితీరు గురించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద జోషి ఈ రోజు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.
3. మన దేశం వైపు దురుద్దేశ్యంతో చూసేవారిని విడిచిపెట్టే ప్ర సక్తే లేదని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు.

4. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన -పట్టణ పథకం, PMAY-U 2.0 కింద ఇంత వరకు కోటీ 25 లక్షల ఇళ్ళు మంజూరు చేసినట్లు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలియచేసింది.

---

**PM-HAR GHAR TIRANGA:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతి ఒక్కరు 'హర్ ఘర్ తిరంగ' ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని, వికసిత భారత్ నిర్మాణానికి తోడ్పాటునందించే దిశగా తమ సామూహిక సంకల్పాన్ని పునరుద్ధరించుకోవాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్టులో, మువ్వన్నెల పతాకం దేశ గర్వకారణమని, దేశం కోసం ఎల్లప్పుడూ ఉత్తమమైనది అందించడానికి నిరంతర స్ఫూర్తినిస్తుందని శ్రీ మోదీ పేర్కొన్నారు. ఈ ఏడాది వందేమాతరం 150వ వార్షికోత్సవం జరుపుకుంటున్నందున, ఈ ఏడాది చేపడుతున్న ప్రయత్నాలను వందేమాతరానికి అంకితం చేస్తున్నట్లు ప్రధాని తెలిపారు.

NSD

**VP - HAR GHAR TIRANGA:** 'హర్ ఘర్ తిరంగ' ప్రచారంలో భాగంగా ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు అండమాన్ నికోబార్ దీవుల రాజధాని శ్రీ విజయ పురంలోని ఫ్లాగ్ పాయింట్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ధైర్యశాలులైన స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆడిటోరియంలో నిర్వహించిన 'వందేమాతరంపై తిరంగ కన్సర్ట్' రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో కూడా ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు. తన ప్రసంగంలో, భారతదేశ స్వాతంత్ర్య పోరాటంతో ముడిపడి ఉన్న అండమాన్ నికోబార్ దీవుల ఘనమైన చరిత్రను ఉపరాష్ట్రపతి గుర్తు చేసుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం స్వాతంత్ర్య సమరయోధులు తీవ్రమైన హింసను, ఊహించ లేని కష్టాలను అనుభవించిన నేల ఇదేనని ఆయన అన్నారు. సెల్యులార్ జైలు చారిత్రక ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ రాధాకృష్ణన్ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, అందించిన సహకారాలను కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోర్ట్ బ్లెయిర్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన చారిత్రక దినమైన 1943 డిసెంబర్ 30వ తేదీని కూడా ఆయన స్మరించుకున్నారు. అండమాన్ నికోబార్ దీవుల ప్రస్తావన వచ్చినప్పుడల్లా, అక్కడి ప్రకృతి సౌందర్యం, పచ్చదనం మాత్రమే కాకుండా, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇక్కడ మొదటిసారిగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడంతో ముడిపడి ఉన్న దేశభక్తి భావన కూడా గుర్తుకు వస్తుందని ఉపరాష్ట్రపతి తెలిపారు. 'వందేమాతరం' ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో ప్రజలలో జాతీయతా భావాన్ని, ఐక్యతను పెంపొందించడంలో ఈ గీతం కీలక పాత్ర పోషించిందని ఉపరాష్ట్రపతి చెప్పారు. రాధాకృష్ణన్ అండమాన్ నికోబార్ దీవులలో రెండు రోజుల పర్యటనలో ఉన్నారు. నిన్న ఆయన జాతీయ స్మారక సెల్యులార్ జైలును సందర్శించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. అలాగే వీర సావర్కర్ గదిని సందర్శించి, సెల్యులార్ జైలులో నిర్వహించిన లైట్ అండ్ సౌండ్ షోను తిలకించారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులకు ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ నివాళులర్పించారు.

NSD

**EVE AMIT SHAH PUDUCHERRY:** కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు పుదుచ్చేరిలోని మురుగ థియేటర్ సిగ్నల్ వద్ద 'హర్ ఘర్ తిరంగ' యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాసనాథన్, పుదుచ్చేరి హోంమంత్రి ఎ. నమశివాయం, వ్యవసాయ & రైతు సంక్షేమ శాఖ మంత్రి జి.ఎన్.ఎస్. రాజశేఖరన్, బీజేపీ అధ్యక్షుడు వి.పి. రామలింగం తదితరులు పాల్గొన్నారు. త్రివర్ణ పతాకాలతో వేలాది మంది ప్రజలు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అంతకుముందు, గోరిమేడులోని పోలీస్ ట్రైనింగ్ స్కూల్ మైదానంలో పుదుచ్చేరి పోలీసులకు 'ప్రెసిడెంట్స్ పోలీస్ కలర్' (రాష్ట్రపతి పోలీస్ రంగుల) అందజేసే వేడుకలో హోంమంత్రి పాల్గొన్నారు. ప్రెసిడెంట్స్ పోలీస్ కలర్ అనే ఈ చారిత్రక గుర్తింపుతో,

పోలీసు బలగానికి లభించే ఈ అత్యున్నత గౌరవాన్ని పొందిన దేశంలోని 18వ రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంగా పుదుచ్చేరి అవతరించింది.

NSD

**JOSHI- NTA MEETING:** కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఈరోజు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి (ఎన్‌టిఎ) సంబంధించిన అంశాలపై విద్యాశాఖ కార్యదర్శి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్టులో, సంస్థాగత యంత్రాంగాలను మరింత బలోపేతం చేయడానికి, ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి విద్యార్థుల పట్ల మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించడానికి దృష్టి పెట్టాల్సిన కీలకమైన అంశాల గురించి, ముందుకెళ్లాల్సిన మార్గాల గురించి చర్చించినట్లు జోషి తెలిపారు. ప్రతి విద్యార్థి ఆకాంక్షలకు అనుగుణంగా బలమైన, పారదర్శకమైన విశ్వసనీయమైన పరీక్షా వ్యవస్థను నిర్మించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

NSD

**PRALHAD JOSHI-REVIEW MEET:** కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార ప్రజా పంపిణీ శాఖ మంత్రి కూడా అయిన ప్రహ్లాద్ జోషి, ప్రస్తుత చక్కెర సీజన్‌కు సంబంధించి చక్కెర నిల్వల పరిస్థితి, ఉత్పత్తి స్థాయిలు దాని అవసరాలను అంచనా వేయడానికి ఆహార ప్రజా పంపిణీ శాఖ కార్యదర్శి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో, జోషి చక్కెర లభ్యతను నిరంతరం పర్యవేక్షించడంపై, తగినంత చక్కెర నిల్వలను నిర్వహించడానికి సకాలంలో తగిన చర్యలు తీసుకోవడంపై ఈ సీజన్ అంతటా స్థిరమైన సరఫరాను నిర్ధారించడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని నొక్కి చెప్పారు.

NSD

**SINDOOR BLOOD DONATION:** రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు మాట్లాడుతూ, ఈ దేశ మహిళలు ధరించే సిందూరాన్ని రక్షించడంతో పాటు తన పౌరుల భద్రతను నిర్ధారించడానికి భారత్ ఏ హద్దుకైనా వెళ్తుందని 'ఆపరేషన్ సిందూర్' ప్రపంచానికి ఒక సందేశం పంపిందని తెలిపారు. న్యూఢిల్లీలోని బేస్ హాస్పిటల్‌లో జరిగిన 'సిందూర్ మహారక్తదాన్ యాత్ర' రక్తదాన శిబిర ప్రారంభోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ కేంద్రంగా ఉంటూ ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న ఉగ్రవాదులను, వారి హ్యాండ్లర్లను మట్టుబెట్టడంలో, అలాగే భారత్‌పై వక్రదృష్టిసారించే వారికి తగిన గుణపాఠం చెప్పడంలో భారత రక్షణ దళాలు చూపిన చొరవను రక్షణ మంత్రి అభినందించారు. 'సిందూర్ మహారక్తదాన్ యాత్ర' ప్రాముఖ్యతను వివరిస్తూ, ఆపరేషన్ సిందూర్ ధైర్యసాహసాలను ప్రదర్శిస్తే, ఈ మెగా రక్తదాన శిబిరం కరుణను

ప్రతిబింబిస్తోందని శ్రీ సింగ్ పేర్కొన్నారు. ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన వారిలో మహారాష్ట్రకు చెందిన సుమారు వెయ్యి మంది కుస్తీ యోధులు, క్రీడాకారులు ఉన్నారని ఆయన తెలిపారు.

NSD

**PMAY-U MILESTONE:** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-పట్టణ (పిఎంఎవై-యు) పిఎంఎవై-యు 2.0 కింద ఇప్పటివరకు కోటి 25 లక్షలకు పైగా ఇళ్లు మంజూరయ్యాయని గృహనిర్మాణ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వీటిలో దేశవ్యాప్తంగా కోటికి పైగా ఇళ్లు పూర్తయ్యి లబ్ధిదారులకు అందజేయబడ్డాయి, సుమారు కోటి ఇళ్లు మహిళలకు కేటాయించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జమ్మూ కాశ్మీర్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ ఉత్తరాఖండ్‌తో సహా 16 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో ఆర్థికంగా బలహీన వర్గాల కుటుంబాల కోసం పిఎంఎవై-యు 2.0 కింద రెండు లక్షల తొమ్మిది వేలకు పైగా ఇళ్లు మంజూరైనట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. వీటిలో రెండు లక్షల మూడు వేలకు పైగా ఇళ్లు మహిళలకు కేటాయించబడ్డాయి. సీనియర్ సిటిజన్ల కోసం 16 వేల 600లకు పైగా ఇళ్లు మంజూరయ్యాయి.

NSD

**INDIA-US NAVY EXERCISE:** భారత నావికాదళం - అమెరికా నావికాదళం సంయుక్త పేలుడు పదార్థాల నిర్వీర్యకరణ (ఇఒడి) విన్యాసాలు 2026 రేపటి నుండి ఈ నెల 14వ తేదీ వరకు కొచ్చిలోని సదరన్ నావల్ కమాండ్‌లో జరుగనున్నాయి. రెండు దేశాల నావికాదళాల ప్రత్యేక డైవింగ్ ఇఒడి బృందాల మధ్య పరస్పర సహకారాన్ని పెంపొందించడానికి, వృత్తిపరమైన సంబంధాలను బలపరచడానికి ఈ ద్వైపాక్షిక విన్యాసాలు దోహదపడతాయని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**CIVIL AVIATION-AIR INDIA INCIDENT:** ఫుకెట్ నుండి దిల్లీకి ప్రయాణిస్తున్న ఎయిర్ ఇండియా విమానానికి సంబంధించిన ఇటీవలి ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు చేస్తోందని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ సంఘటనను 'తీవ్రమైన ఘటన' (సీరియస్ ఇన్సిడెంట్)గా వర్గీకరించినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నెల 4వ తేదీన విమానం గగణతలంలో cruise లో ఉన్నప్పుడు అకస్మాత్తుగా సుమారు 300 అడుగుల మేర ఎత్తును అకస్మాత్తుగా కోల్పోయింది. ఆ తర్వాత విమానం అదుపులోకి వచ్చి దిల్లీలో సురక్షితంగా ల్యాండ్ అయింది. ఈ ఘటనలో

కొద్ది మంది ప్రయాణికులు, క్యాబిన్ సిబ్బంది గాయపడ్డారు. ప్రామాణిక నిబంధనలలో భాగంగా విమాన సిబ్బంది ఇద్దరికీ సూచించిన సైకోయాక్టివ్ పదార్థాల స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**PM-HAR GHAR TIRANGA:** Prime Minister Narendra Modi has appealed to the citizens to participate enthusiastically in the Har Ghar Tiranga movement and renew their collective resolve to contribute towards building a Viksit Bharat. In a social media post, Mr Modi said, Tricolour is the pride of the nation and a constant source of inspiration to always give best for the country. The Prime Minster expressed happiness saying that this year's efforts are dedicated to Vande Mataram, as it marks its 150th anniversary.

**VP - HAR GHAR TIRANGA:** Vice President C. P. Radhakrishnan today hoisted the National Flag at the Flag Point in Sri Vijaya Puram, the capital of the Andaman and Nicobar Islands, as part of the 'Har Ghar Tiranga Campaign'. On the occasion, he paid tribute to the brave freedom fighters. The Vice President also attended the state function, 'Tiranga Concert on Vande Mataram', held at the auditorium of Dr. B. R. Ambedkar Institute of Technology. In his address, the Vice President recalled the glorious history of the Andaman and Nicobar Islands associated with India's freedom struggle. He said this is the very land where freedom fighters endured severe torture and unimaginable hardships for the country's independence. Referring to the historical significance of the Cellular Jail, Mr. Radhakrishnan paid homage to the sacrifices and contributions of the freedom fighters. He also recalled the historic day of 30th December 1943, when Netaji Subhas Chandra Bose hoisted the Tricolour in Port Blair. The Vice President said that whenever the Andaman and Nicobar Islands are mentioned, one not only thinks of their natural beauty and lush greenery, but also remembers the spirit of patriotism associated with Netaji Subhas Chandra Bose hoisting the Tricolour here for the first time. Referring to the significance of 'Vande Mataram', the Vice President said that the song played an important role in strengthening the spirit of nationalism and unity among the people during the freedom movement. He described the Andaman and Nicobar Islands as a symbol of India's diversity and unity. Mr. Radhakrishnan is on a two-day visit to the Andaman and Nicobar Islands. Yesterday, he visited the National Memorial Cellular Jail and paid tribute to the brave freedom fighters. He also visited Veer Savarkar's cell and witnessed the light and sound show organised at the Cellular Jail.

**VP - QUIT INDIA MOVEMENT:** Vice President CP Radhakrishnan has paid tributes to the freedom fighters who participated in the Quit India Movement. In a social media post, he said that they united the nation in the struggle for freedom, taking inspiration from Mahatma Gandhi's clarion call of Do or Die. The Vice President added that their courage, sacrifice and patriotism continue to inspire generations.

EVE AMIT SHAH PUDUCHERRY: Union Home Minister Amit Shah today flagged off Har Ghar Tiranga yatra at Muruga Theatre Signal in Puducherry. Lt Governor K. Kailashnathan, Puducherry Home Minister A. Namassivayam, Agriculture & Farmers Welfare Minister G. N. S. Rajasekharan and BJP President V. P. Ramalingam were among those present on the occasion.  Thousands of people participated in the rally with tricolour flags. Earlier, the Home Minister participated in the presentation

ceremony of the President's Police Colour to the Puducherry Police at the Police Training School ground in Gorimedu.

**JOSHI- NTA MEETING:** Union Education Minister Pralhad Joshi today held a meeting with the Secretary and senior officials of the Education Ministry on matters concerning the National Testing Agency (NTA). In a social media post, Mr Joshi said they deliberated on key matters requiring attention and the steps ahead to further strengthen institutional mechanisms, streamline processes and ensure greater responsiveness to students. He said that the government's main focus remains on building a robust, transparent and credible examination ecosystem that serves the aspirations of every student. <><><>

**PRALHAD JOSHI-REVIEW MEET:** Union Minister of Consumer Affairs, Food and Public Distribution Pralhad Joshi held a review meeting with the Secretary and senior officials of Department of Food and Public Distribution to assess the current stock position of sugar, production levels and its requirement for the ongoing sugar season. During the meeting, Mr Joshi emphasized on the close monitoring of availability and timely measures to maintain adequate stocks of sugar and ensure a stable supply throughout the season. <><><>

**SINDOOR BLOOD DONATION:** Defence Minister Rajnath Singh today said that Operation Sindoor sent a global message that India will go to any extent to ensure the safety of its citizens while protecting the sindoor worn by the women of this country. The minister said this at the inaugural event of the Sindoor Maharaktadan Yatra Blood Donation Camp at Base Hospital in New Delhi. The Defence Minister commended the Indian Defence Forces for eliminating terrorists and their handlers based in Pakistan and ensuring that those who dared to cast an evil eye on India faced dire consequences. Underlining Sindoor Maharaktadan Yatra, Mr Singh asserted that while Operation Sindoor showcased courage, the mega blood donation camp represents compassion. He said that around one thousand wrestlers and athletes from Maharashtra were among the donors who participated in the camp.

**PMAY-U MILESTONE:** The Ministry of Housing and Urban Affairs has said that over one crore 25 lakh houses have been sanctioned so far under the Pradhan Mantri Awas Yojana-Urban (PMAY-U) and PMAY-U 2.0. Of these, more than one crore houses have been completed and handed over to beneficiaries across the country with around one crore of the houses have been allotted to women. The Ministry said over two lakh nine thousand houses were sanctioned under PMAY-U 2.0 for economically weaker section families in 16 states and Union Territories including Andhra Pradesh, Arunachal Pradesh, Bihar, Chhattisgarh, Gujarat, Jammu and Kashmir, Jharkhand, Madhya Pradesh, Maharashtra, Manipur, Odisha, Rajasthan, Tamil Nadu, Telangana, Uttar Pradesh and Uttarakhand. Of these, over two lakh three thousand houses have been allotted to women. More than 16 thousand 600 houses have been sanctioned for senior citizensily. <><><>

**INDIA-US NAVY EXERCISE:** The Indian Navy-US Navy Explosive Ordnance Disposal

(EOD) Exercise 2026 will be conducted at Southern Naval Command, Kochi, from tomorrow till 14th of this month. The Defence Ministry said, the bilateral exercise aims to enhance interoperability and strengthen professional cooperation between the specialist diving and EOD teams of the two navies.

**CIVIL AVIATION-AIR INDIA INCIDENT:** The Ministry of Civil Aviation has said that the recent incident involving an Air India flight operating from Phuket to Delhi is under investigation by the Aircraft Accident Investigation Bureau. The Ministry said the occurence has been classified as a Serious Incident. The incident took place on the 4th of this month when the aircraft experienced a sudden loss of altitude of approximately 300 feet during cruise. The aircraft subsequently stabilised and landed safely in Delhi. A few passengers and cabin crew members sustained injuries during the incident. The Ministry said both flight crew members underwent the prescribed psychoactive substance screening test as part of the standard operating procedures.